ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక



# అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించండి

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు డీబీఎఫ్ వినతి

**మెదక్, మే 09 (ప్రజా స్వరం) :**

దశాబ్దాలుగా జిల్లా కేంద్రంగా కొనసాగుతున్న మెదక్ పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి మూడు ఎకరాల స్థలం కేటాయించాలని దళిత బహుజన ఫ్రంట్ డిమాండ్ చెసింది. ఈ మేరకు శుక్రవారం మెదక్ లో పర్యటించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ నేతలు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కు జిల్లా కేంద్రంగా కొనసాగిన మెదక్ లో అంబేద్కర్ భవనం నిర్మించ పోవడం తగదని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా భూమి కేటాయింపుకు సర్వే పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ భవన నిర్మాణానికి ప్రభుత్వం మూడు ఎకరాల



భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా భవన నిర్మాణానికి మరో కోటి రూపాయల నిధులను విడుదల చేసి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపాదికన చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షాన జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని అన్నారు.



# తిరుపతిరెడ్డిని సత్కరించిన ఎంపీ రఘునందన్ రావు

**వర్గల్ / మనోహరాబాద్ , మే 9 (ప్రజాస్వరం ) :**

బీజేపీ వర్గల్ మండల నూతన అధ్యక్షులుగా నియామకమైన బొల్లిపల్లి తిరుపతిరెడ్డిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు శాలువా వేసి సత్కరించారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలనీ రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేలా చర్యలు చేపట్టాలని ఎంపీ సూచించారు. ఈ సందర్భాంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో పార్టీ అధ్యక్ష పదవి అప్పగించిందని పార్టీ అభ్యున్నతికి కృషి చేసి పార్టీని మరింత బలమైన పార్టీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ సూచనలు తీసుకొని పార్టీ పెద్దలు, నాయకులు , బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తల సహకారంతో ముందుకెళ్తానని వెల్లడించారు.




# 19 వరకు చెక్ బౌన్స్ కేసుల స్పెషల్ డ్రైవ్

**మెదక్, మే 09 (ప్రజా స్వరం) :**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం మెదక్ జిల్లా కోర్టు కార్యాలయం లో జిల్లా నాయ సేవాధికర సంస్థ కార్యదర్శి సుభవల్లి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 19 వరకు చెక్ బౌన్స్ కేసుల స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందనీ అన్నారు. చెక్ బౌన్స్ కేసుల సంబంధించి ఎవరివైనా కేసులు ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వచ్చే నెల 14 న జిల్లా లోని అన్ని కోర్టు ల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కక్షి దారులు ఇరుపక్షాల అంగీకారంతో తమ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య




**జగదేవ్‌పూర్, మే 9, (ప్రజాస్వరం):**

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సరోజ పేర్కొన్నారు. జగదేవ్ పూర్ మండలం వట్టిపల్లి గ్రామాల్లో బడిబాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యను అభ్యసించాలని వారి తల్లిదండ్రులను కోరారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు,పరుశురాం,మల్లయ్య,స్వామి,శ్రీనివాస్,రంజిత్, సౌజన్య,రాజు అంగన్వాడి టీచర్, ఏఏపీ చైర్మన్ భవాని,విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల వెలవిషర్స్ వెంకట్రామిరెడ్డి, విద్యాదర్, చంద్రమౌళి, దేవదానం, జాని, తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆర్మీ పేరున ప్రత్యేక పూజలు



**మెదక్, మే 09 (ప్రజా స్వరం) :**

ఆపరేషన్ సింధూర వీరోచితంగా పోరాడుతున్న భారత సైనికులకు మద్దతుగా శుక్రవారం పాపన్నపేట్ మండలం నాగసన్ పల్లి గ్రామం లోనీ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గా మాత దేవాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ లో భారత సాయుధ దళాల విజయం కోసం హోమం నిర్వహించారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు తరచూ భారత దేశంలో ఉగ్రదాడులకు పాల్పడుతున్న నేపథ్యంలో భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ ను చేపట్టాయి. పాక్ ముష్కరులను మట్టుబెట్టడంతో పాటు ఉగ్రవాదులకు ఊతం అందిస్తున్న పాక్ పై విరోచితంగా పోరాడుతున్న భారత సైనికులకు మద్దతుగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ నిర్ణయించింది.



# విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మనోహరాబాద్, మే 9 (ప్రజాస్వరం) :**

ఈ నెల 11న ఆదివారం రోజు మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడం జరుగుతుందని అందువల్ల మండలం లో అన్ని ఏరియాలలో విద్యుత్ సరఫరా లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా అంతరాయము ఉంటుందని ఆయన వెల్లడించారు. సరఫరా అంతరాయానికి అందరు సహకరించాలని ఆయన కోరారు.

# కోట్‌పల్లి ప్రాజెక్ట్ ఆధునీకరణకు రూ.89.30 కోట్లు మంజూరు

## తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**వికారాబాద్, మే 9 (ప్రజాస్వరం) :**

వికారాబాద్ జిల్లా కోట్ పల్లి సాగునీటి ప్రాజెక్ట్ మరమ్మతులకు ప్రభుత్వం రూ .89.30కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు తెలిపారు. 9200 ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ సాగునీటి ప్రాజెక్టు ద్వారా తాండూరు, వికారాబాద్ నియోజక వర్గాల పరిధిలోని సాగు భూములకు ఈ నిధుల ద్వారా పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరు అందించేందుకు ప్రాజెక్ట్, ప్రాజెక్టు కింది కాలువలు ఆధునికరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అతి త్వరలో పనులు ప్రారంభిస్తాం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టు



అలుగుతోపాటు కాలువలు శిథిలమవడంతో కొన్ని సంవత్సరాల నుండి నీరు వృథా అవ్వడంతో పూర్తిస్థాయి ఆయకట్టుకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు గురవుతున్న విషయాన్ని స్పీకర్ , సీఎం దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ మేరకు వారు స్పందించి వెంటనే రైతుల సమస్యను పరిష్కారానికి చూపిన చొరవ హర్షించదగ్గ విషయం అని అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం రైతుల తరుపున సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తాండూరు పట్టణంలోని చిలుక వాగు, గొల్ల చెరువు పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు.

# అదనపు కలెక్టర్‌కు పరామర్శ



**మెదక్, మే 09 (ప్రజా స్వరం) :**

మెదక్ అదనపు కలెక్టర్ మెంచు నగేష్ ను మెదక్ డీ ఆర్ ఓ భుజంగ రావు, తూప్రాన్, నర్సాపూర్ ఆర్డీవోలు జయచంద్ర రెడ్డి, మైపాల్ రెడ్డిలు పరామర్శించారు. మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ మాతృమూర్తి సత్యమ్మ సూర్యాపేట జిల్లా మిర్యాల గ్రామంలో మృతి చెందారు. మృతి చెందిన సత్యమ్మ చిత్ర పటానికి నివాళి అర్పించారు. అనంతరం నగేష్ ను పరామర్శించారు. అదనపు కలెక్టర్‌ను పరామర్శించిన వారిలో డి అర్ డి ఎ పిడి శ్రీనివాస్ రావు, జిల్లా విద్యాధికారి రాధా కిషన్, నర్సాపూర్ తహశీల్దార్ శ్రీనివాస్, సైన్స్ అధికారి రాజిరెడ్డితో పాటు పలువురు ఉన్నారు.